కేవలం తనపై శారీరకమైన గెలుపు ఆశించి వుంటే ఇలాంటి మార్గంలో ఇంత రిస్క్ తీసుకోవాల్సిన అగత్యం లేదు.

మరో ఐదు నిముషాల్లో గ్రాండ్‌పా ఫ్యాక్టరీకి వెళ్ళిపోయాడు.

విశ్వ ఇప్పుడు ఆమెకు అభిముఖంగా డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నాడు. అలా కూర్చోవటానికి అర్థం నన్ను ఇక కదిలించలేరని ఛాలెంజ్ చేయడమా. . .

ఓడిపోతున్నానన్న ఆందోళనతో నలిగిపోతున్న ఆమెకి ఇక తన గెలుపుకి తిరుగులేదనే ధీమాని ప్రదర్శించే విశ్వతో బాటు ఆ హాల్లో వుండటం కష్టంగా వుంది.

"నీ సువిశాల సామ్రాజ్య వృత్తానికి కేంద్రంగా మారాలని అంచెంలంచెలుగా నీ మీద గెలుపు సాధించుకుపోతున్నాను కృషీ. నేనేమిటో అర్థమైందిగా"

క్రోధారుణనేత్రాలతో చూసింది. "ఎందుకు ఈ ఇంట్లో అడుగుపెట్టావ్. . . అసలు ఏం కావాలి నీకు"

"కావాల్సింది నువ్వివ్వవని తెలిసిపోయింది కృషీ. ఇప్పుడు నేను కోరుకుంటున్నది నిన్ను కాదు - నువ్వీ దేశం వదిలి వెళ్ళిపోవడాన్ని"

నిశ్చేష్టంగా చూసింది . . . ఇదో కొత్త ప్రపోజల్.

"నేనెందుకు వెళ్ళాలి"

"వెళ్ళకపోతే ఆడదానిగా నువ్వు చాలా నష్టపోవాల్సి వస్తుంది కాబట్టి " మరింత స్పష్టంగా చెప్పాడు. "ఔను మిస్ కృషి! ఒకప్పుడు పందెంలో గెలిచిన నేను కోరింది నీతో ఓ రాత్రి గడపటాన్ని. కాని తెలివిగా తప్పించుకున్నావు. . . అందుకే ఇప్పుడు ఈ దేశం వదిలి వెళ్ళమంటున్నది. వెళ్ళనూ అని నువ్వు మొండిగా కూర్చుంటే - "

"చెప్పు" ఉక్రోషాన్ని అదిమి పెట్టుకుంటూ అడిగింది. "నేను వెళ్ళనంటే ఏం చెయ్యబోతున్నావ్?"

"నువ్వు అపురూపంగా కాపాడుకుంటున్న నీ ఆడతనాన్ని తెలివిగా కొల్లగొడతాను - 'అది నీ వల్ల కాదు' అనకు - ఇంత చేసిన వాడ్ని అది సాధించడం నాకు కష్టం కాదు... అందుకే కనీసం ఆ నష్టం జరక్కుండా ఈ దేశం విడిచి వెళ్ళిపోమంటున్నాను".

హఠాత్తుగా అక్కడ నిశ్శబ్దం ఆవరించింది.

"ఆగు" పిలిచింది గది దాటి వెళ్ళబోతున్న విశ్వని చూస్తూ.

"చెప్పు"

"ఇప్పుడు స్పష్టంగా అర్థమైంది"

"ఏమిటి"

"నువ్విక్కడకెందుకొచ్చావు అన్న విషయం. ఎస్ మిస్టర్ విశ్వనాథ్ - చౌదరి అనబడే నీ ఆత్మీయుడు నన్ను ఎదుర్కొనలేక పోతున్నాడు. కాబట్టి నేను ఈ దేశం వదిలి వెళ్ళేట్టు

ద్వారా చూపించడం అతని ధ్యేయం కావచ్చు. . . . నువ్వీ ఒప్పందానికి సిద్ధపడటానికి నువ్వతనికి తిరిగి చెల్లించలేని ఐదు లక్షలు కారణం కావచ్చు. అలా చూడకు విశ్శు . . . ఇవి తెలుస్కోవటానికి పెద్ద ఐక్యూ అవసరం లేదు. . . డబ్బుకోసం ఏదన్నా చెయ్యటానికి దిగజారేవాడికి . . .దిగజారుడు తనాన్ని జీవితంగా మార్చుకున్న వాడికి ఇంతకుమించి ఆలోచించగలగడం చేతకాదుగా. . . అయితే ఇక్కడ నీకో విషయం నేను స్పష్టం చేయాలి. మా గ్రాండ్‌పా దగ్గర గుడ్‌విల్ సంపాదించడానికి టెండరు వివరాలు సేకరించి చెప్పిన నువ్వు ఈ ఇంట వుండటానికి స్థానం సంపాదించుకో గలిగావేమోకాని ఈ ఇంటి నుంచి నన్ను పంపగలిగేటంత స్థాయిని మాత్రం కాదు. . . అసలు ఇలాంటి ఆలోచనలు గల నీ అమాయకత్వానికి జాలిపడుతున్నాను. . . నిన్న మొన్నటిదాక ఈ దేశం వదిలి వెళ్ళాలన్న ఆలోచన ఏదన్నా వుంటే అది ఈ క్షణం నుంచీ చెరిపేసుకుని నీ సంగతి తేల్చబోతున్నాను. . . గెట్ రెడీ. . .”

ఓ హెచ్చరికలా చెప్పిన కృషి ఆ తర్వాత అక్కడ నిలబడలేదు. అపారమైన తెలివితేటలు, అసాధారణమైన సునిశిత బుద్ధిగల కృషి తన గదిలోకి వెళుతూనే ‘కోలా’ కంపెనీకి ఫోన్ చేసింది. తొలిసారి విశ్శు పార్టిసిపేట్ చేసిన కోలా కంపెనీ నుంచి విశ్వనాథ్ రెసిడెన్షియల్ అడ్రస్ తెలుసుకోగలిగింది. ఓ అనాధగా తాతయ్యకి తనను తాను పరిచయం చేసుకున్న విశ్శు తల్లి వుండేదెక్కడో ఆరా తీయడం ఆమె లక్ష్య మైతే దాన్ని ఆమె సునాయసంగా సాధించగలిగింది.

ఆ సాయంకాలమే చైతన్యనంద ఆశ్రమానికి వెళ్ళింది కృషి . . .

0 0 0

“తెర తొలిగింది. పాత్రలు పలికాయి. . . కథ నడిచింది. గాధ ముగిసింది. ఇది నాటకం..... జన్మ మొదలయింది. . . బ్రతుకు కదిలింది యాత్ర ముగిసింది. చితి రగిలింది. ఇది జీవితం. . . కాలమనే ఎడారిలో చరిత్ర ఇసుక తిన్నెలపై కొందరివే అడుగుజాడలు కనిపిస్తాయి. ఎందరివో మాసిపోతాయి. . . ”

అసుర సంధ్యా సమయాన చైతన్యానంద కంఠం నుంచి జాలువారుతున్న వేదాంత సారం ఆశ్రమంలో అసదృశమైన ప్రశాంతత నింపుతూంది.

ఆయనకి అభిముఖంగా కూర్చున్న సుమారు ఏభైమంది ఆశ్రమవాసుల్లో స్త్రీలూ, పురుషులూ మాత్రమే కాక పసి పిల్లలు వున్నారు. . . అందరూ తాదాత్మ్యంగా ఆయన చెబుతున్నది వింటుంటే నిశ్శబ్దంగా వచ్చి ఓ మూల కూర్చుంది కృషి-

“బ్రతకటం వ్య క్తిగతం. జీవించడం సాంఘికం. . . తన కోసం మాత్రమే ఆలోచించే మనిషి మిగిల్చిన అడుగుజాడలు గాలి అలలకి చెరిగిపోతుంటాయి. సంఘం కోసం జీవించే మనిషి అడుగు జాడలు మరో మనిషికి మార్గదర్శకాలౌతాయి. అందుకే బ్రతకడం కన్నా జీవించడం గొప్ప. అలా జీవించడమే చరిత్ర. ఇదే “[illegible]” బ్రతకడానికి

జీవించడనికీ మూలం ఒకటే. . . అది ప్రేమ . . . తనను తాను ప్రేమించుకోవడం బ్రతకడం అనిపించుకుంటే అందర్నీ ప్రేమిస్తూ ముందుకు సాగిపోవడం జీవించడమౌతుంది. ఇక్కడ నేను ఉదహరించిన ప్రేమ అరిషడ్వర్గాలకి అతీతమైనది భక్తిరస ప్రధానమైంది. . . అలాంటి ప్రేమలకి ఆశలు లేవు. . . అందించడమే గానీ అందుకోవాలనే ఆసక్తి వుండదు. . . అది భౌతికం కాదు..... సకల జీవులకి జీవనాన్ని ప్రసాదించి కాపాడే సూర్యభగవానుడ్ని మనోల్లాసం కలిగించే చంద్రతారక వసంతాల్నీ గుర్తుచేసే ప్రతిఫలాపేక్ష లేని నిస్వార్ధ ప్రక్రియ ఆ ప్రేమ. . . ”

మహర్షిలా చెప్పుకుపోతున్న చైతన్యానంద వాక్కులు కృషిని ఎంతగా ఆకట్టుకున్నాయి అంటే అలసిపోయిన మనసుకి సేద తీర్చే అవకాశం ఇంతకాలానికి దక్కినట్టనిపించింది. అది ఉపదేశం కాదు . . . అమృత రసవాహిని లాంటి జీవిత సత్యాలతో గుండె గాయాల్ని మరపింపచేసే దివ్యౌషధంలాంటి ఆధ్యాత్మికానుభూతి.

మరో పది నిముషాలలో వేదాంత ప్రసంగం ముగిసింది. ఆశ్రమ వాసులంతా కుటీరాలకు వెళ్ళిపోయిన రెండు నిముషాలకి చైతన్యానందని సమీపించింది కృషి . . .

ఆమె వచ్చింది ఎందుకయినా గానీ ఆ క్షణంలో ఋష్యత్వం సిద్ధించుకున్న ఓ మహోన్నతుడ్ని కలుసుకోగలిగిన సంతృప్తి ఆమె కళ్ళల్లో. . . చేతులు జోడించి నమస్కరించింది. వేలట్‌లో నుంచి ఓ లక్ష రూపాయల చెక్ తీసి అతడికి అందించింది.

ఆయన నేత్రాలు విస్ఫారితాలయ్యాయి . . .

“ఎందరో అభాగ్యులకి అనాధలకి నిలయమైన ఈ ఆశ్రమానికి మా కుంటుంబం తరపున ఇస్తున్న ఓ నూలుపోగు” వినమ్రంగా అంది.

“ఎవరమ్మా నువ్వు” నేత్రాంచలాలలో మెరిసే కాంతుల్ని ఆయన దాచుకోలేక పోయారు..... “నిన్ను చూడటం తొలిసారి”

“నేను” తనెందుకొచ్చింది అప్పుడు గుర్తుకొచ్చినట్టుగా అంది “విశ్వ స్నేహితురాల్ని” అది అబద్ధం కావటం మూలంగా ఆమె గొంతు వణికింది.

చైతన్యానంద భృకుటి ముడివడింది. . .

ఆయన చూపులు ఏ గుండె పొరల్నో తాకినట్టయి తల వంచుకుంది కృషి. “అర్థం కావడం లేదు బాబా. . .ఇంతటి ఆధ్యాత్మిక చింతనని ఉపదేశించగల మీ సన్నిధిలో వుంటూ విశ్వ అంత అశాంతిగా ఎందుకు బ్రతుకుతున్నదీ నా ఊహకందడం లేదు. . . ”

ఆయన నేత్రాలు అరమోడ్పులయ్యాయి.

“తనవారైన యాదవులు ధర్మచ్యుతులై ముసలం పట్టి పరస్పరం బాధించుకుంటూ ప్రాణాలు విడుస్తుంటే చూస్తూ వుండిపోవటానికి గాని తన కళ్ళముందే తన వంశమంతా నాశనమౌతున్నా నిబ్బరంగా నిలబడటానికిగాని విశ్వ బ్రహ్మజ్ఞాని అయిన శ్రీకృష్ణుడు కాదమ్మా. . . ఇంకా బ్రతుకు మైకం వదలని పసికందు - ”

కోల్పోవడంతో అతడు అర్ధాంతరంగా చదువుని ఆపి వెనక్కి వచ్చిన తీరు గురించి. . .

కృషి అవాక్కయిపోయింది. . .

విశ్వ కొద్దో గొప్పో చదువుకున్నవాడేమో అనుకుంది గాని రీసెర్చిని అసంపూర్తిగా వదిలిన స్కాలర్‌గా ఇప్పుడే తెలుసుకుంది. అదికాదు ఆమెను అంత ఆందోళన పరిచింది... విశ్వ తండ్రి మోహన్‌గాంధీ పనిచేసింది తన ఫ్యాక్టరీలోనే. . .ఓ కార్మిక నాయకుడిగా ప్రాణాలను కోల్పోయింది తమ ఫ్యాక్టరీ సమ్మెలో. . .

కృషి నుదుటపట్టిన స్వేదాన్ని తుడుచుకుంటూ తనకు తెలీని మోహన్‌గాంధి హత్య గురించి ఆలోచిస్తూనే చైతన్యానందంతో బాటు ఆశ్రమం అంతా తిరిగింది. . .

అయితే ఆమెను అమితంగా కదిలించింది విశ్వ తల్లి పార్వతమ్మ పరిస్థితి. . . ప్రపంచంతో సంబంధంలేనట్టు పిచ్చి చూపులు చూస్తూ నిలబడి వుందామె. . .

మరో అరగంట తర్వాత ఆశ్రమం నుంచి బయలుదేరిన కృషికి బోధపడిపోయింది.

విశ్వ తన ఇంట అడుగుపెట్టింది పగ సాధించాలని మాత్రమే. . . దానికోసం తనకంటూ బలమైన ఓ వలయాన్ని నిర్మించుకుంటున్నాడు.

విశ్వ తండ్రి మోహన్‌గాంధీ హత్య చేయబడటానికి కారణం ఏదన్నా కాని వెంటనే ఈ విషయం గ్రాండ్‌పాకి తెలియచేయకపోతే విశ్వ ఉనికి చాలా అనర్థాలకి దారితీస్తుంది.

విశ్వకి ఇంటి నుంచి ఉద్వాసన చెప్పటానికి ఈ మాత్రం చాలు. ఓ తిరుగులేని అస్త్రాన్ని సంధించబోతున్న ఉద్వేగంతో ఇంట అడుగుపెట్టిన కృషి ఉపాధ్యాయగారి ఛాంబర్‌కేసి చూసింది. . .

ఆయన వున్న సూచనగా గదిలో లైటు వెలుగుతూంది. . .

మరో పది సెకెండ్ల వ్యవధిలో ఆ గదిలో అడుగుపెట్టేదే. . .

అప్పుడు వినిపించింది విశ్వ కంఠం.

"మిస్ కృషి"

"ఎస్" సాలోచనగా చూసింది క్షణం ఆగి. . .

సరాసరి ఆశ్రమం నుంచే వస్తున్నారనుకుంటాను."

"అభినందిస్తున్నాను"

"దేనికి"

"నేను వెళ్ళిన విషయం తెలుసుకున్నందుకు"

"ఆమె రాక గురించి సూరి తెలియచేసిన విషయం చెప్పలేదు విశ్వ."

"మీరు మీ గ్రాండ్‌పా దగ్గరికి వెళ్తున్నారనుకుంటాను."

"కరెక్టుగానే గెస్ చేశావు. . ." నవ్వింది భావ గర్భితంగా "వెళ్ళడమే కాదు విశ్వ- నీ తండ్రి మరణానికి కారణం ఉపాధ్యాయగారే అన్న ఆలోచనలో పగ సాధించాలని ఈ ఇంట అడుగుపెట్టావని కూడా చెప్పబోతున్నాను."

ఇందాకటి ఆమె అభినందన గుర్తుచేస్తూ అన్నాడు విశ్వ - "అభినందిస్తున్నాను."

"దేనికి"

"నేను ఎందుకు వచ్చిందీ తెలుసుకున్నందుకు" విశ్వలో ఎలాంటి సంచలనమూ లేదు. "అయితే వెళ్లేముందు ఈ కవరు చూడండి"

కొన్ని లిప్తల విరామం తర్వాత కవరు అందుకుంది కృషి కవరులోని ఫోటోల్ని చూస్తూ అదిరిపడింది.

అవి మామూలు ఫోటోలు కాదు.

అతడి గుండెలపై ఆమె ఆదమరిచి నిద్రపోతున్నట్టు తీయబడిన ఫోటోలు.

నిలువునా కంపించిపోతున్న కృషిని చూస్తూ అన్నాడు "ఇవి మీ తాతయ్యకి చేరకూడదూ అనుకుంటే ఇప్పటి మీ ప్రయత్నాన్ని విరమించుకోవాలి. తప్పదు"

అదిగో అప్పుడు చూసింది కృషి. . .

ఛాంబర్‌లో నుంచి తమవైపే వస్తున్నారు ఉపాధ్యాయ.

ముందు కృషి గొంతు పెగల్లేదు.

వెంటనే తేరుకుని ఉపాధ్యాయ గారికి ఎదురువెళ్ళి "మీరొచ్చి ఎంతసేపైంది గ్రాండ్‌పా" అంది ఫోటోల్ని వెనక దాచేస్తూ. . . నిబ్బరంగా. నిజాయితీగా బ్రతకడం తెలిసిన కృషికి ఇలాంటి సన్నివేశం అలవాటులేనిది "అదే గ్రాండ్‌పా. . ." అర్థం కానట్టు చూస్తున్న ఉపాధ్యాయ గారితో అంది.

"ముందుకు దూసుకుపోయే వ్యక్తికి ఓ సమస్య సైంధవుడిలా అడ్డుపడినా క్రియేటివిటీ వుంటే నెగ్గుకురావడం కష్టం కాదని చెబుతున్నాను విశ్వనాథ్‌కి."

"యస్సర్" తననో సైంధవుడిగా ఆమె ఆలోచించడం ఇష్టపడని విశ్వ వెంటనే అన్నాడు "మిస్ కృషి ఆ మాట అనగానే అమెరికాలో చదివి వచ్చిన మీకు సైంధవుడి గురించి కూడా తెలుసా అన్నాను. అంతే జవాబు కోసం ఆమె వెదుక్కుంటుండగా మీరొచ్చారు."

ఉపాధ్యాయ గారి రియాక్షన్ ఏమైనా గాని సైంధవుడి గురించి తనకు తెలీనట్టు విశ్వ మాట్లాడ్డం నచ్చలేదు కృషికి - తనను ఓడించడనికి విశ్వ ఇక్కడా సైంధవుడిలాగే అడ్డం పడుతుంటే మొహంలో భావాల్ని అణిచిపెడుతూ అంది "సైంధవుడి గురించి మీకెంత తెలుసో తెలుసుకోవాలని వుంది."

"సింధు దేశాధిపతి వృద్ధక్షత్రుని కొడుకు జయద్రథుడు. సైంధవుడంటే అతడే."

"సైంధవుడు దృతరాష్ట్రుడు కుమార్తె, దుర్యోధనుడి చెల్లెలు అయిన దుస్సలని పెళ్ళిచేసుకున్నాడు" కృషి చెప్పడం ప్రారంభించింది వెంటనే "ఒకనాడు ద్రౌపదిని మోహించి ఆమెను బలవంతంగా ఎత్తుకుపోతుంటే భీమార్జునులు వెళ్ళి సైంధవుడు పాండవులందర్నీ ఓడించే శక్తినిమ్మని వరమడిగితే ఒక్క అర్జునుణ్ణి తప్ప మిగతా నలుగురు పాండవుల్ని ఒకరోజు

సహాయంగా రాబోయిన ధర్మజ భీమ నకుల సహదేవుల్ని అడ్డగించి ఓడించిన సైంధవుడు అభిమన్యుడి చావుకి కారణమయ్యాడు.